రిజిష్టరు యం. నెం. 3282 — విడిపత్రిక అణా — రిజిష్టరు యర్. నెం. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ — డిసెంబరు ౭వ తేది ౧౯౩౬ సోమవారము — అర్ధసం॥ చందా ౩.

సంపుటము ౧౧ { ప్రతాపబజారు, హైదరాబాదు - దక్కన్. శా శ ౧౮౫౮ — శ్రీధాతసం॥ మార్గశిర శు॥ ౧౩ సోమవారము — ౧౩ ఒహమన్ ౧౩౪౬-ఫ. } సంచిక ౬౪

రెండవరోజు సమావేశము

౧౩ ఒహమన్ ౧౩౪౬

[సాయంకాలము]

[స్వకీయవిలేఖరి]

౧౩ ఒహమన్ ౧౩౪౬ఫ బుధవారము సాయంకాలము సుమారు ౪ గంటలనుండి పాదునగరము దేశభక్తనగరమున నిజాంరాష్ట్రీయాంధ్ర మహాసభయొక్క మూడవసమావేశకార్యక్రమము జరిగెను మొదట శ్రీయుత పైడిపల్లి హనుమయ్య చౌదరిగారు మధురస్వరముతో ప్రార్థనగావించిరి తర్వాత హైదరాబాదునగరమందలి సుల్తాను బజారులోని ఆంధ్రబాలికల పాఠశాలలో విద్యార్థినియగు పద్మావతియను బాలిక సర్వాంగమయ్యగారివద్ద అభ్యసించి వనవిద్యనుగూర్చిన నాకసంస్కృత పద్యోపన్యాసమును సభవారియెదుట ఒప్పజెప్పెను

౩ నిర్బంధప్రారంభవిద్య

అంత శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారు నిర్బంధప్రారంభ విద్యనుగూర్చిన ఈక్రిందితీర్మానమును ప్రతిపాదించిరి

తీర్మానము

౧॥ శ్రీ॥ దేశభక్త ధర్మవీర వామనరావుచంద్ర నాయకుగారును, మౌ అక్బరుఅలీఖాన్ గారును, ప్రవేశపెట్టిన నిర్బంధప్రారంభ విద్యయొక్క చిత్తుశాసనముల తత్వముతో ఈ మహాసభవారు ఏకీభవించుచు, జనసామాన్యమున విద్యావ్యాప్తికై ఆశాసన మత్యవసరముగావున దీనిని శాసనసభలో త్వరలోచర్చకుపెట్టి, పదిసంవత్సరములలోపల రాష్ట్రమునందంతటయు ప్రాథమికవిద్య వ్యాపించునటుల శాసించవలయునని ప్రభుత్వమువారిని వేడుకొనుచున్నారు”

ఈతీర్మానముయొక్క ప్రాధాన్యమునుగూర్చి వారిట్లుచెప్పిరి “ఇదిచాల ముఖ్యమైనతీర్మానము మనము ఇదివరకెన్నియో తీర్మానములు చేసియున్నాము, ఇంకనుఎన్నియో చేయబోవుచున్నాము కానివాటి జయమంతయు దీనిపై ఆధారపడియున్నది సాంఘికతీర్మానములు మున్నగు తీర్మానములఅర్థమును పత్రికలద్వారా తెలిసికొనుశక్తి ప్రజలకు ఉన్నపేగాని ఆతీర్మానములుచేసి లాభముండదు మానవులను పశువులనుండి వేరుచేసెడి ప్రత్యేకత్వమునిచ్చునది జిజ్ఞాస ఆట్టిజిజ్ఞాస సక్రమమార్గమున సార్థదాయకముగ పరిణమించుటకు విద్యయావశ్యకము.

“మనరాష్ట్రము దేశీయసంస్థానము లన్నిటియందును అగ్రగణ్యమైనది కానివిద్యలో తిరువాన్కూరు, మైసూరు మొదలగు కొన్నిసంస్థానములకంటె వెనకబడియున్నది కావున అన్నిటను మనరాష్ట్రము అగ్రగణ్యము కావలయునని మనము ప్రభుత్వమువారిని నిర్బంధప్రారంభ విద్యావిధానమును ఆమోదించవలెనని కోరవలెను శ్రీ॥ దేశభక్త వామనరావుగారును, మౌల్వీ అక్బరఅలీఖాన్ గారును నిర్బంధవిద్యనుగూర్చి చిత్తుశాసనములను శాసనసభలో ప్రవేశపెట్టుటకు నోటీసుల నిచ్చియున్నారు ఆశాసనములు నిర్బంధముగా విద్యజదువని వారల

ఐదవ నిజాంరాష్ట్రాంధ్రమహాసభ

కార్యక్రమము

నిర్బంధ ప్రారంభవిద్యతీర్మానముపై వాద ప్రతివాదములు

అసలుతీర్మానముఓడుట—సవరణగెలుచుట

కు శిక్షనుచెప్పుచున్నవి నిర్బంధముగ విద్యవ నుగనివారలకు శిక్షవిధించుశాసనము చేయుటకు మనము ప్రభుత్వమువారిని కోరవలెను ఇట్లుచేయుటవలనమనము మనకేమేలుచేసికొనినవారమగుచున్నాము మేలుచేయు మందురోగికి ఇష్టముకాకున్నను నిర్బంధ చిత్తము ఆటులే అజ్ఞానరోగపీడితులయిన మనసోదరులకు నిర్బంధవిద్యౌషధము నిప్పించి ఆరోగమును గూర్చవలయును పదిసంవత్సరములలో నిర్బంధవిద్య మనరాష్ట్రమున వ్యాప్తిజెందవలయునను అభిప్రాయముతో సర్కారువారిని శీఘ్రముగా ఈనిర్బంధ విద్యావిధానము శాసనముచేయించవలసినదిగా ప్రార్థించవలయును”

తీర్మానములోని అంశములను వివరించుచు శ్రీయుత రామకృష్ణారావుగారు ఆందుమూడు విషయములున్నవనిరి. [౧] పైజెప్పినట్టి చిత్తుశాసనముల మూలతత్వములో మాత్రమే సభవారు ఏకీభవించవచ్చును అచిత్తుశాసనములలో ఇతరవిషయము లనేకములున్నవి అవివరములనుగూర్చిన విమర్శనముతో మనకిప్పుడుపనిలేదు ప్రతివాడును నిర్బంధముగ విద్యచదువునట్లుశాసించి అట్లుచేయనివారలకు శిక్షవిధించుటను ఏర్పాటుచేయుటయునసదియే ఆచిత్తుశాసనముల మూలతత్వము [౨] రెండవవిషయమేమన మనము ఆమూలతత్వముతో ఏకీభవించుటవలన, ప్రభుత్వమువారు దీనికిసహాయమైన ప్రజాభిప్రాయమున్నదనితలచి ఆచిత్తుశాసనములను శాసనసభలో ప్రవేశపెట్టుటకు త్వరలొఅనుమతినిత్తురు. [౩] మూడవవిషయము పదేండ్లలో ప్రాథమికవిద్య రాష్ట్రమందంతటను వ్యాపించునట్లు ఒకకాలనియమ మేర్పాటుచేయుట

కనుక ఇట్టితీర్మానమును ఏకగ్రీవముగ నామోదించవలసినదని కుదకు రామకృష్ణారావుగారు సభవారిని ప్రార్థించిరి

శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు ఈ తీర్మానమును మద్దతుచేయుచు బలపరచుచు నిట్లుపన్యసించిరి. “మనము అవిద్యాంధకారములో మునిగిపోవుచున్నాము, ఈఅంధకారము పోవలెననిన నిర్బంధవిద్య అవసరము ఇతరదేశములను చూడుడు ఆంగ్లేయులు ౫౦-౬౦ సంవత్సరములనాడే ఈశాసనము జేసి అభివృద్ధిపొందినారు ఇప్పుడు ఇంగ్లీషువారు జంగ్లీలనబడుచున్నారా లేరు అట్లే రు మనకేమిగిలిపోయినది ఇందులో మనప్రభుత్వమువారి దేమియుతప్పులేదు వారు ప్రతిసంవత్సరము మొత్తము నా కోట్ల ఆదాయములో ౧ కోటి విద్యపై ఖర్చుపెట్టుచున్నారు కాని మన రాష్ట్రమందు విద్యావంతులసంఖ్య ఇతర రాష్ట్రములను విద్యావంతులసంఖ్య కన్న తక్కువ బ్రిటిష్ ఇండియాలో విద్యావంతులసంఖ్య ప్రతిశతి ౧౦ మన రాష్ట్రమందో ప్రతిశతి అయిదుమాత్రమే” అనుచెప్పి తొలగవలెనన్న మనము నిర్బంధ ప్రారంభవిద్యావిధానమును ప్రవేశపెట్టుటకు ప్రభుత్వమువారిని కోరవలెననిరి పదిసంవత్సరములలోగా ఈవిధానము మనరాష్ట్రమునందంతటను వ్యాపించవలెనని ముగించిరి

పిమ్మట శ్రీయుత పోక్కుంపల్లి వెంకటరామారావుగారు ప్రతిపాదింపబడిన తీర్మానమునకు ఈక్రిందితీర్మానమును సవరణగా ప్రతిపాదించిరి

“జనసామాన్యముయొక్క విద్యాభివృద్ధికొరకై నిర్బంధోచిత ప్రారంభవిద్యావిధానము కనీసము పదిసంవత్సరముల కాలములో రాష్ట్రమందంతటను ప్రవేశపెట్టుభారము వహించి తదనుగుణముగ శాసనము గావించవలయునని ఈమహాసభ ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నది”

ఈసవరణ విషయనిర్ణయసభనుదాటి మరల ఈమహాసభలో ప్రవేశపెట్టవలసిన అవసరమైనట్లు ఈరోజు ఉదయముననే శ్రీయుత వెంకటరామారావుగారు విద్యాపునర్నిర్మాణపు తీర్మానమును ప్రతిఘటించి సవరణయొకటి తెచ్చినప్పుడు శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారి ముఖమునందు వ్యక్తమైన విచారమును గమనించి శ్రీయుత వెంకటరామారావుగారు “మీకుమాత్రమే అనిష్టమైనది గాదా”అని చెప్పినదానిచేత తెలిసినది రామకృష్ణారావుగారు ప్రతిపాదించనున్న తీర్మానమునకు తాసవరణ తెత్తునని అభిప్రాయమైనట్లు వెంకటరామారావుగారు ఉదయమే చెప్పిరి

ప్రతిపాదించబడిన సవరణనుగూర్చి ఉపన్యసించుచు శ్రీయుత వెంకట్రామారావుగారు ఉపన్యసించినారు ... తమసవరణ కేవలము ఇష్టమేననియు, కాని తమ అభిప్రాయమునకును మొదట ప్రతిపాదించబడిన అసలు తీర్మానముయొక్క అభిప్రాయమునకును కొద్దిభేదముగలదనియు, కనుక సవరణ తేవలసివచ్చెననియు సూచించిరి మొదటితీర్మానము శ్రీ॥ దేశభక్త వామనరావుగారి యొక్కయు మౌల్వీ అక్బరలీఖాన్ గారియొక్కయు చిత్తుశాసనముల తత్వముతో మహాసభవారు ఏకీభవించుట నిర్దేశించబడినది అయితే ఆచిత్తుశాసనము అంగీకరించబడినచో నిర్బంధప్రారంభవిద్యావిధానము యొకటి అనుబంధముగా కోరాలను ఎవ్వరు వామనరావుగారు నోటీసిచ్చియున్న చిత్తుశాసనమందు మొదటిదఫాలో ఏమనియున్నదనగా, ఎక్కడగాని జిల్లాబోర్డులుగాని, మునిసిపాలిటీలుగాని ప్రభుత్వమువారిని కోరినచో అప్పుడు ఆప్రాంతమందు నిర్బంధప్రారంభ విద్యావిధానము ప్రవేశపెట్టబడును కాని ప్రస్తుతస్థితులలో మునిసిపాలిటీలుగాని జిల్లాబోర్డులుగాని అట్లు కోరుటకు ప్రజలుఒత్తిడి చేసినను అవిధానమును అమలుపరచుటకు చాలినంత ద్రవ్యము లేదని నిరాకరింతురు. కనుక నా భావ్యతను ఎన్ని హెచ్చించిరో తగ్గించిరో ప్రభుత్వమువారే వహించవలెను. మనదేశమందు ఎద్ది విషయమై విచారణచేసిన వారలగు మిత్రులు ఇదేఅభిప్రాయమును “సగానికి మించిరి” అనుచేవారు “ప్రజాబాహుళ్యమునకు విద్యగరపుబాధ్యత ప్రభుత్వముపైన నెగలదు” అని అనేకులు అభిప్రాయమిచ్చియుండిరి శ్రీయుత రామకృష్ణారావుగారు ప్రతిపాదించిన తీర్మానములోను ఇంకొకలోపమేమన పదేండ్లలో నిర్బంధ ప్రారంభ విద్యావిధానము వ్యాపించునట్లు చేయవలెననుట పదేండ్లలో కొన్నిసూళ్లు ఎక్కువకావచ్చునుగాని నిర్బంధవిద్యావిధానము వ్యాపించదు కనుక ప్రతినిధులందరుబాగుగా, ఆలోచించి “సాధ్యమైనదాగున్న” తనసవరణ తీర్మానమును ఆమోదించవలసినదనియు, చిక్కుచిక్కుగానున్న రామకృష్ణారావుగారి అసలుతీర్మానమును ఆమోదించవలదనియు శ్రీయుత వెంకటరామారావుగారు రెండుమూడుసార్లు హెచ్చరించిరి

శ్రీయుత జే జి తుకోరాంగారు సవరణను బలపరచుచు వెంకటరామారావుగారు చెప్పినవిషయములనే మరలచెప్పిరి తుదకు నిర్బంధప్రారంభవిద్య వహించుభారము సర్కారువారే పూనవలసినదనియు స్థానికసంస్థల నిజపులపై వేసియుండరాదనియు మడివిరి సవరణకే ప్రతినిధులందరును ఓట్లనీయవలెనని హెచ్చరించిరి

శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారు తాము మొదట ప్రతిపాదించియుండిన తీర్మానముపై చేయబడిన ఆక్షేపణలకు సమాధానమొసగుచు, తనతీర్మానముగూడా “సాధ్యమైనదా”గా నే ఉన్నదనియు సవరణను ప్రతిపాదించినవారు మొదట లేవనెత్తినవారికిని భేదము లేదనియు విమర్శించుటయేలనో తెలియుటలేదనియును దివ్య, ప్రాథమికవిద్య నేర్పుబాధ్యత ప్రభుత్వముదేనని తామును చెప్పియుంటినని పైజెప్పినశాసనముల తత్వముతో ఏకీభవించుట యనగా ఆశాసనములలో నిర్దేశించబడిన ప్రతి నియమ, [౧] ఒకటి మొదలుకొన

ప్రారంభవిధానము, [౨] లంచనది ఆదినేర్పు బాధ్యతను ప్రభుత్వముపై బెట్టుట ఈ రెండేకానియు, కావున ఈ తీర్మానమునందు సవరణకును భేదమేలేనప్పుడు సవరణయొక్క అవసరమే లేదనియు, ప్రతినిధులందరును తన తీర్మానమునకే ఓటునీయవలసినదనియు చెప్పిరి

పిమ్మట సవరణపక్షమువారు ముదుగా తమపక్షవిజయమునకై ఓట్లకొరకు ప్రయత్నించుచుండ, సభాసదులందరు వీపక్షముగెలుచునోయని ఉత్సాహముతో చూచుచుండ, అధ్యక్షులవారు సవరణను ఓటుకు బెట్టిరి. వెంకటరామారావుగారి సవరణకు ౭౫ ఓట్లును, రామకృష్ణారావుగారికి ౨౩ ఓట్లును వచ్చెను. కావున వెంకటరామారావుగారి సవరణ అంగీకరించబడినట్లు ప్రకటించబడెను

ఓట్లు తీసికొనినప్పుడు మొదట సవరణను మాత్రము ఓటుకుబెట్టి దానికి అనుకూలప్రతికూలురసంఖ్య లెక్కించవలెననియు, ఇట్లు సవరణ ఆమోదించబడినది లేనిది తేల్చి తర్వాత అసలుతీర్మానమునకు రావలెనియుండుననియుకొందరు ఆక్షేపించుకొనుచుండిరి. కాని ఎవరును ఘట్టింపుగా అధ్యక్షులవారినడిగినట్లుకానరాదు

మద్యపాన నిరసనము

శ్రీయుత శ్యామారావుగారు మద్యపానము ఘోరమని నిరూపించుపటములతో ఉపన్యాసవేదిక నెక్కి "ఆర్యులారా ఈవిషయము ఇదివరకు గురువులు చెప్పి అయిపోయింది, పెద్దలు చెప్పి అయిపోయింది ఇప్పుడేమనము వినకపోతే, ఇంకనము చెవితేవినకాలె పశువులుచెప్పితే వింటారు" అనుచు, గుఱ్ఱము, ఆవు, కుక్క, పందికల్లుదగ్గర పెట్టినప్పుడు పెడమొగము పెట్టినట్లు చిత్రించబడిన పటములను విప్పిచూపిరి ఆశ్చర్యకరముగా ఖమ్మములో జరిగిన మొదటి ఆంధ్రమహాసభలో మద్యపానముగూర్చి మాట్లాడిన చిత్రములనన్నిటిని చూపి అక్కడచెప్పిన విషయములనే మరల సోదాహరణముగ చెప్పి, వేదిక దిగపోవుచుండగా, అధ్యక్షుని దిక్కునుండి "తీర్మానము చదువుడు" అనిపిలుపులువచ్చెను శ్యామారావుగారు తాము తీర్మానము ప్రతిపాదించుటమరచితిని అనుకొనుచు, వెనుకముందుచూచుచు వేదిక దిగిపోయిరి

అంతట అరిగెరామస్వామిగారు, సభలోనున్నవారలు వీరు స్వానుభవమును వర్ణించుటకై వచ్చుచున్నారనుకొనుచుండ, వేదికపై నెక్కి త్రాగుడునుగూర్చి ముచ్చటించుచున్న విషాలో లేమన శ్యామారావుగారుతీర్మానమును ప్రతిపాదించుటకు మరచిరి కావున, త్రాగినవానినిగూర్చి వేరుగా చెప్పనక్కరలేదనుచు, తీర్మానమును చదివి సభవారి సంగీకరింపగోరిరి తీర్మానమిట్లున్నది

తీర్మానము

"ఆంధ్ర గ్రంథాలయము పఠనమందిరము స్థితుల నరసి, హీనస్థితియందున్నవానిని పునరుద్ధరించి క్రొత్తవానిని స్థాపించి వీనికి పరస్పరసంబంధము నేర్పరచుటకు ఉపసంఘము ఏర్పరచుట మద్యపానవిరసనమును బోధించుచుండవలయును

[౨] పదునెనిమిది సంవత్సరముల లోపలి వయస్సుగలవారిని మద్యము విక్రయింపనిచ్చుటకొని, అట్టివారికిమద్యము విక్రయించుటగాని కూడదనియు, ఆడవారిచే దీనిని అమ్మించకూడదనియు, ఆడవారిని మద్యవిక్రయశాలలలోనికి రానీయకూడదనియు, మద్యవిక్రయశాలల నేలపైన రాయిపరిచి పరిశుభ్రముగా నుంచవలెననియు ప్రభుత్వము వాజ్ఞాపించవలయును"

ఈతీర్మానమునకు ఆక్షేపణలెవరును లేరని అధ్యక్షులవారు, కనుగొని తీర్మానమేకగ్రీవముగ అంగీకరించబడినట్లు ప్రకటించిరి

గ్రంథాలయోద్యమము

పిమ్మట హనుమకొండలో నుండు రాజరాజనరేంద్ర గ్రంథాలయముయొక్క సెక్రెటరీయగు శ్రీయుత పేరుబ్రహ్మయ్యంగారు ఈ క్రిందితీర్మానమును ప్రతిపాదించిరి

తీర్మానము

"ఆంధ్రగ్రంథాలయ పఠనమందిరము స్థితుల నరసి, హీనస్థితియందున్నవానిని స్థాపించి వీనికి పునరుద్ధరించి క్రొత్తవానిని స్థాపించి వీనికిపరస్పరసంబంధము నేర్పరచుటకు ఉపసంఘము ఏర్పరచుటకు ఈ మహాసభవారు అభిప్రాయపడుచున్నారు"

తీర్మానముపై ఉపన్యసించుచు సుబ్రహ్మణ్యంగారు తమతీర్మానము సర్వంద ప్రాథమికవిద్యకు అనుబంధముగా నున్నదనియు, ప్రాథమిక విద్యను నేర్చుకొనిన తర్వాత జ్ఞానమును సంపాదించుకొనుటకును, సాధించిన విద్యను పెంపుగ పెట్టుకొనుటకును గ్రంథాలయములు అవసరములనియు చెప్పిరి-ఇట్లు ఎంతో ఉపకరములైన గ్రంథాలయముల యొక్క స్థితి నేడు నిజాంరాష్ట్రములో చాల హీనస్థితియందున్నదనియు, ౨౫ ఏండ్లక్రింద హనుమకొండలో స్థాపితమైన రాజరాజనరేంద్ర గ్రంథాలయము ఇప్పటిప్పుడే కొంచెము అభివృద్ధిలోనికి వచ్చుచున్నదనియు, ఇదివరలో స్థాపించబడిన అనేక గ్రంథాలయములు స్థానికుల ఉపేక్షచేతను, ప్రభుత్వసహాయము లేకయు నశించినవనియు, ఈదుస్థితి మరల సంభవించకుండజేయుటకును, ఉనికిగ్రంథాల దౌర్బల్యమును మంచిస్థితికి తెచ్చి సక్రమమార్గమున సాగునట్లుచేయుటకును ఆంధ్రమహాసభవారు ఒకఉపసంఘమును ఏర్పాటు చేయవలెననియుచెప్పిరి ఈ ఉపసంఘము గ్రంథాలయముల స్థితిగతులను పరిశీలించి అవసరమైన సహాయమును సంపాదించుటయేగాక, క్రొత్త గ్రంథాలయములు అవసరమగుచోట్ల స్థాపించవలసిగూడ యుండును

శ్రీమాన్ దూపాటి వెంకటరమణాచార్యులవారు తీర్మానము బలపరచుచు గ్రంథాలయోద్యమముయొక్క అవసరమును సమర్థించిరి ఈనాడు జరుగుచున్న ఈగొప్పసభ గ్రంథాలయోద్యమ ఫలితమేననిరి తుదకు ఉపసంఘము అవసరమనిచెప్పి తీర్మానము నామోదింపగోరిరి

శ్రీయుత నారాయణరావుగారు (వరంగల్లు) సవరణ ప్రతిపాదించగోరిరి కొందరు ప్రతినిధులు సవరణ విషయనిర్ణయసభలో చర్చకురానిది గావున దానిని మహాసభలో ప్రవేశపెట్టనీలులేదని ఆక్షేపించిరి కొందరు ఉదయమునే కోదండరామారావుగారు తెచ్చిన సవరణ ఉదాహరణగాజూపి ఆయాక్షేపణ చెల్లదనిరి-అధ్యక్షులవారు ఆక్షేపణను తోసివేసినపిమ్మట అపుడు అధ్యక్షులప్రక్కను కార్యదర్శిగా కూర్చుండియుండిన స్థాయిసంఘ కార్యదర్శి శ్రీయుత ప్రతాపరెడ్డిగారు సవరణప్రతిని తెచ్చి చూపించుటకై నారాయణరావుగారినికోరిరి. నారాయణరావుగారు ఆసవరణప్రతిని అధ్యక్షులవారికిచూపించినపుడు ఏమిసంభాషణలు జరిగెనో ఏమోగాని, తుదకు సవరణ ప్రవేశపెట్టబడనేలేదు

అసలుతీర్మానము నిరాక్షేపణగా? సర్వజనాభిప్రాయము నామోదించబడెను

స్త్రీవిద్య

అంతట శ్రీయుత బోయినపల్లి వెంకటరామారావుగారు ఈక్రిందితీర్మానమును ప్రతిపాదించిరి

"స్త్రీలకు ప్రత్యేక విద్యావిధానము కుటుంబజీవనమునకును? ఉపయుక్తముగానుండు విధమున ఏర్పరుపబడవలయుననియు వారికిమాతృభాష మూలమున ఉన్నతవిద్యపరకు బోధించుపాఠశాలలు విరివిగా స్థాపించవలయుననియు సుల్తానుబజారులో (హైదరాబాదు నగరము) నిస్వార్థోద్దేశ్యముతో ఆంధ్రబాలికల కొరకు నిస్వార్థముగ సేవచేయుచున్న బాలికోన్నతపాఠశాలకు ద్రవ్యసహాయము చేయవలయుననియు ఈమహాసభవారు ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు"

వెంకటరామారావుగారు ఉపన్యసించుచు ఈతీర్మానమునుగురించి తమఅభిప్రాయము లుంచ్చినను, స్త్రీవిద్యావశ్యకతను గుర్తించి, సభవారెల్లరును దీని నామోదించవలెననియు, స్థాపితమైన బాలికల పాఠశాలలకు సర్కారువారు సహాయము చేయవలెననియు చెప్పిరి

శ్రీయుత బుచ్చివెంకటేశ్వరరావుగారు తీర్మానమును బలపరచుచు, స్త్రీలకు విద్యావసరము కాదనువారు ఇపుడు ప్రశ్నించుటకు అవసరము లేదనియు, ఎట్టివిద్య స్త్రీలకు కావలెనను

(౩ వ పేజీ చూడుము)

లేఖలు

వరంగలు జిల్లా వాస్తవ్యులతో నొక్కమనవి

మన నైజాంరాజ్యమున ఆంధ్రోద్యమము కొంతపని చేయుచున్నది. మంచిప్రబోధము కలిగించి విజ్ఞానచంద్రికల ప్రసరింపచేయుటకు, జిల్లాసంఘములు తాలూకాసంఘములు స్థాపింపబడవలసియున్నది. అట్టయిన విద్య నాగరికత అభివృద్ధిచెంది వర్తకము వ్యవసాయము మొదలగు వృత్తులకు ప్రోత్సాహముకలిగి ప్రజలకు సుఖజీవనము కలుగగలదు.

ఇప్పటివరకు మన ప్రక్కనున్న కరీంనగరము నల్లగొండజిల్లాలలో జిల్లాసంఘములు స్థాపించబడిపనిచేయుచున్నవి గాని ఆంధ్రపండితులలో ముఖ్యస్థానముగు ఓరుగల్లునందు మండలసంఘము లేకుండుట ఆసహ్యతగా కనబడుచున్నది. నియమావళిననుసరించి ప్రతి తాలూకాతరఫున యిద్దరిద్దరు ప్రతినిధులు జిల్లాసంఘమునకు సభ్యులుగానుండవలసియున్నది. కావున ప్రతితాలూకా ప్రముఖులును ఆలోచనజరిపి ఇద్దరి ప్రతినిధులపేర్లను తా॥ ౧౫ యిప్పుండాములోగా నాకడకు పంపినట్లయిన ప్రతినిధుల సమావేశము చేయించి సంఘ స్థాపనాది కార్యక్రమము ప్రారంభించబడును. ఏతాలూకానుంచిగాని సభ్యులపేర్లు పంపబడనిపక్షమున అధ్యక్షునిచే నియమింపచేయబడును. శ్రద్ధవహించి ఈవిజ్ఞప్తిని ఫలోన్ముఖమునకు తెచ్చెదరని విశ్వసించుచున్నాను.

ఇట్లు
మా. రామకోటేశ్వరరావు

తెలంగానా వార్తలు

శిస్తుమాఫీలకై ప్రభువుగారికి కృతజ్ఞత ప్రకటన

బహిరంగసభకై అవ్వల్ తాలూక్దారు గారి సనుమతి కోరుట

వరంగల్ మండలాధిపతిగారికి ప్రజాహిత సమితి కార్యదర్శి పోటుకూరు వెంకటరామరావుగారు ఈ క్రింది విజ్ఞప్తి పత్రము పంపుకొనిరి

"మహోన్నత మాయేలికయగు నిజాం ప్రభువర్యులవారు తమ ప్రజల ఆర్థికస్థితిని పాలించి తరిశిస్తులో రూపాయకు పదాణా మాఫీ ఇచ్చినారు. కనుక మేమందరము నొక గొట్ల సమావేశము నొక బహిరంగసభ చేసి మా ఏలికకు మా హృదయపూర్వకమైన కృతజ్ఞతా పూర్వక వందనములు అర్పించదలచుకొనినాము. అందుకని ఈ డిసెంబరు ౨౭వ తారీఖున సభను సమావేశపరచ దలచినాము. గస్తీ నిషాన్ ౫౩ ననుసరించి తమతో విన్నవించుకొనుచున్నాము. కనుక ఆజ్ఞాపత్రమును దయచేయ ప్రార్థన ఇంతియే."

కరీంనగరం తాలూకాలో మాఫీలు

(స్వ విలేఖరి)

వెలిమికొండ ౧౯—౧౨—౩౬

కరీంనగరం తాలూకాలోని "రామడుగు" అను గ్రామమునుండి ఒక యువతి పట్టపగలు ప్రయాణము చేయుచుండ "అడిగొ" గ్రామపు చేరువన ఆతనిని ఒక దొంగవచ్చి మెడలోనున్న బంగారపు సొమ్ము గుంజుకొని పారిపోయినట్లును నిక్కెకాలువనుండి విచారణ జరుగుచున్నట్లు తెలియుచున్నది.

కరీంనగరం—జగిత్యాల—తాలూకాలోని అనేక గ్రామములలో వరిపొలములకు రోగములు తగిలి నశించినవి. కొన్ని చోట్ల పశువులకే గానమేతకు గడ్డిమాత్రమేని లభించలేదు. అధికారాధికారులవద్ది (పోరా) పరిశీలనలు చేయించి చాలవరకు మాఫీ ఇచ్చుచున్నట్లు తెలియుచున్నది.

కరీంనగరం జగిత్యాల తాలూకాలలో బాగాయితి మిరప—పొగాకుతోటలు వేయుటకుబదులు మొక్కజొన్నలు సేద్యము చాలావరకు చేసియుండిరి. మక్కలలో వర్షములు పడుటవలన వీటికి కూడా రోగములు తగిలినవి—రైతులకూడికము నకనష్టమైన ఆపదలు సంభవించనున్నట్లు గన్పట్టుచున్నవి.

ఈతాలూకాల కొన్ని గ్రామములలో చెఱుకుసేద్య మక్కువక్కడ చేసియుండిరి. "వెలికొండ" గ్రామములో బెల్లము వండుట డాక్టర్, పింగిలి లింబాద్రిరెడ్డిగారు ప్రారంభించినారు. కల్లెపల్లి, పొదులపగరం బోయి చేపల్లి మొదలగు గ్రామములవారికికూడ శ్రీ డాక్టర్ రెడ్డిగారు స్వయముగాపోయి పాక విధానములు బోధించుచున్నారు. ఈతాలూకాలవారును, శికగాలతాలూకావారును పాకవిధాన సేద్యవిధానములుగు రైతులంగమనెలన్న శ్రీ డాక్టర్ రెడ్డిగారి పరిపాలించిన ప్రతిఫల మపేక్షింపకనే బోధింపనున్నారట.

రామడుగు (కరీంనగరం తాలూకాలో) నేడు రాత్రి ౧౦ గం (రాత్రి—౯—౧౨—౩౬) సమయాన ఒక ఇంటికి అగ్నితగిలి పంటరాష్ట్రీ తియుచుండ జనముకూడి పూరియిండ్లకొరకై లు (కట్టెలను) గుంజివేసిరి. చాలవరకు విచ్చిపోయెను.

ఎఱ్ఱుపాలెము వార్తలు

రైలు అధికారుల కార్యదీక్ష

౧౩ డిసంబరు ౧౯౩౬వ నాడు ఈ గ్రామములోని వారొకరు బెజవాడనుండి రాత్రి రైలుమీదవచ్చియుండిరి. అవారు ఆ రైలుబండి బెజవాడలో నియమిత సమయమునకంటె గంటన్నర ఆలస్యముగా వెడలెను. కనుక ఆ ప్రయాణికుడు ఇంటికి చేరవలెనని సికింద్రాబాదులోనున్న చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు గారికి ఉత్తరము వ్రాయుచు, దానిలో, డిస్ట్రిక్టు ట్రాఫిక్ సూపరింటెండెంటు (D T S) అను పాలేసైదరీగారి బండిని రైలుబండిలో కూర్చుటకై యింతఆలస్యముచేసి అనేక స్టేషనులలో నిరీక్షించుచున్న ప్రయాణికులకు యిబ్బంది కలిగించుట న్యాయముకాదనియు, ఇంకను ఇట్లు జరుగకుండ కట్టుదిట్టములు చేయవలసినదనియు, అధికారులకు వ్రాసిరి. దీనికి ప్రత్యుత్తరముగా రైలు అధికారులు ఈ ప్రకారము ౧౮ డిసెంబరు ౧౯౩౬ తారీఖున వ్రాసిరి.

"ప్రియమైన అయ్యా,

౧౩ డిసెంబరు తారీఖుగల మీ వ్రాయుకొద్ది అందినది. ప్రయాణికులకు ఇబ్బంది కలిగినందుకు విచారపడుచున్నాము. రైలుకు బండితగిలించుటలో చాల ఆలస్యము కాలేదు. ఈ పని పదినిమిషములలోనే అయిపోయినది. ఆలస్యముగా రైలుబయలుదేరుటకు కారణము, గూడ్సుట్రైను ఆలస్యముగా వచ్చుటవలన బండి ఆలస్యముగా తయారగుటయే.

మీ విశ్వాసపాత్రుడు,

చీ. ట్రా. సూపరింటెండెంటు

సికింద్రాబాదు"

ప్రయాణికుడు ౧౩—౧౨—౩౬నాడు వ్రాసిన ఉత్తరమునకు ౧౮—౧౨—౩౬ నాడు వెంటనే జవాబువ్రాయుటయు జరిగినలోపమును ఒప్పుకొని విచారము వెలబుచ్చుటయు చాలసంతోషకరమైన విషయము. ప్రభుత్వశాఖయందు నిజాం స్టేట్ రైల్వేవారు మెచ్చుకొనదగిన విధముగా పనిచేయుచున్నారు. ఇట్లు త్వరగా జవాబిచ్చుటను ఆదరించినచో ముందుకు చాలమంచిది. జనుల మనస్సులలో అధికారులయెడల విశ్వాసముకలుగును. ఈ విషయమును ప్రభుత్వము నొక్కి అధికారులవారు గమనింపవలసియున్నది.

వింత వివాహము

(విలేఖరి)

కొత్తపల్లి—జగిత్యాల సంస్థానము

౨౦—౧౨—౩౬ నాడు మిర్యాలగూడెం తాలూకాలోచెందిన కొత్తపల్లి గ్రామమునకు వచ్చినిస్వగ్రామమునకు కట్టారం గారెడ్డి పిన్నలలో సారెడ్డి (యా...మ) గారి యుద్యుక్తమైన నేకమందారుకా నారెడ్డిగారు గ్రామపంచాయతిలో సహాయమునకు ౭౫ సం॥ లవయస్సుగలిగిన పెదనాన్న రెడ్డిగారికి కన్నెకన్యకారెడ్డి కుమార్తెయగు ౧౨ సం॥ వయస్సుగల సౌ॥ రాజమ్మను ఇచ్చి వివాహము చేసినట్లు తెలియుచున్నది. ఇట్టి వింత వివాహములను చేయుచున్న వారిని కొందరు పెద్దలు పరిహాసించిరి. ఇది శోచనీయము.

వీరభద్రస్వామి ఉత్సవములో బలిష్ఠ పశు ప్రదర్శనము

(విలేఖరి)

కొత్తకొండ ౧౭ బహామన్ ౧౩౪౮ ఫ కరీంనగరం జిల్లాలో హుజూరాబాదు తాలూకాలోని కొత్తకొండలో ప్రతిసాల పుష్యమాసములో ఉత్తరాయణపుణ్యకాలము ప్రవేశారంభమునకు గొప్ప ఉత్సవము జరుగును. లెక్కలేని మొక్కుబడివారలు, అనేక జనములు యాత్రార్థమై వచ్చుచుందురు. పలు తెరంగులైన దుకాణములు వ్యాపారస్థులు పెట్టుదురు. ఇంతకు పూర్వము ఉత్సవమునకు మార్గమధ్య దొంగలక్షయముచే చాలకష్టపడవలసి మొక్కుచెల్లింపకుండ పోయ్యెడివారు. స్వ. ౧౩౪౩ ఫ. నుంచి కమిటీ అరంభము అయినప్పటినుండి పూర్వప్రభువులు మేల్కొలిపి ఈ ప్రదేశమునివసించుచు ఇక్కడి నిత్యోత్సవముల ఉత్సవాలని కోరములగాంచుచు సంతసించుచున్నారు. ఈ ఉత్సవమునకు రాదలంచినచో కాజీపేటనుండి కరీంనగరుపోయ్యే సడకునకును దృ వెలుకతుర్తి నుండి కొత్తకొండకు బండ్లు మోటర్లు కూడ నచ్చుటకు మార్గము చక్కగానున్నది. ఇచ్చట పండితసభలు గానము, నిత్యోత్సవము, సప్తాహము, భజన, ప్రజాసౌకర్యమయిన పనులు కమిటీవారు మిక్కిలి శ్రద్ధతో గావించియున్నారు. పశువులకు గాదుల్లు, మానవుల దాక్షాషాప నివర్తించుకొనుటకు మంచినీటి బావులు, నిర్మించబడినవి. ఉత్సవమున అరోగ్యము నిల్పుటకై ప్రభుత్వమువారి జిల్లా సివిల్ సర్జన్ గారు, మరియు పశువుల రోగ నివృత్తికై పశువుల డాక్టరుగారు మొదలగువారలు యిక్కడ వచ్చి మొకాం చేయుదురు. వింతవింత బలిష్ఠమైన పశువుల చిత్రవస్తు ప్రదర్శనశాల నిర్మింపబడినది. ఇందు అవులయజమానులకు బహుమతులుకూడ దొరుకుచుండును.

మాలమాదుగులను మహామ్మదీయుల చేయుటకు యత్నములు

ఒక విలేఖరి.

వాన్మకొండ ౨౧—౧౨—౩౮

"అంజుమనె హిమాయతుల్ ఇస్లాం" అనే సంఘమువారిదివరలో మహామ్మదీయులనుగా మార్చిన మాల మాదిగలకోసం కొన్నిచోట్లలో ప్రయివేటు మక్తబ్లు పెట్టి ఉచితంగా వారికి బట్టలు పుస్తకాలు యిచ్చి చదువు చెప్పించే ప్రయత్నంలో వున్నట్టు మాచరలు కనుపిస్తున్నాయి. అట్లాంటిదే ఒకమక్తబు ప్రస్తుతం హనుమకొండకు పన్నెండు మైళ్ల దూరములో ముబారక్పురమన్న కిల్లా [illegible] గ్రామంలో స్థాపించి అక్కడ చదువు చెప్పే నిమిత్తం ఒక మహామ్మదీయుడొకని నియమించినారట. అయన కొప్పురస్థలం కాకినాడ ఏపాకొండుపూరం ఆరా చదివినవాడు. అయనకు తెలుగు, బాగానే వచ్చునని కోవచ్చు. ఇంగ్లీషు ఉర్దూ కూడ కొంచెం వచ్చును

అయనకు నెల ౧ కి రూ ౧—౨ లూ, పైకిర్చుకి రూపాయిన్నర, మొత్తం రూ ౧౩—౮లు, జీతం ఏర్పాటు. అయన విన్న హాయంత్రమే ఇక్కడి కాలేజీ ప్రైమరీ సెక్షను హెడ్ మాస్టరు మగ్దుం మొయినొద్దీన్ గారి సిఫారసు వల్ల ఆ కాలేజి ఎకనామిక్సు ప్రొఫెసరు అహమదు అబ్దుల్ అజీజ సాహెబుగారివద్ద అర్డరు తీసుకొని ౭ యల దేరి వెళ్ళాడు

పైసంఘంవారికి లొంగిపోనివ్వకుండా చేయాలన్నే సదుద్దేశంతో కొంతయువక బృందం ఈసమయములో కార్యరంగంలోకి దిగిరి. వారిప్పుడు మున్ముందొక ఉచిత పాఠశాలను పంచముల కొరకు స్థాపించవలయునని తలచి తత్కార్యసాఫల్యానికవసరము అయిన ధనము కొరకు ఉదారులైన పురుషప్రముఖుల సహాయానికై ఆశిస్తున్నారు. కొందరు తమశక్తికొలది సహాయము చేస్తామని ప్రోత్సహిస్తున్నారు

సైనికాధికారులపై లంచము తిన్నారను అపవాదము

ఔరంగాబాదు, బహామన్ ౧౫

ఈ మండలాధికారిగారివద్దకు ఒక నిందారమగు విజ్ఞప్తి సైనికాధికారులు లంచములు తీసికొనినటుల వ్రాసియున్నట్టిది పంపించబడినది. దీనివిషయము పోలీసుయొక్క గాని ముత్తము అరబ్బులను పమర్పించిరి. అందులో యొకడగు నొకఅరబు తాను విజ్ఞప్తిలోని విషయములను రుజువుపరచగలనని ఒప్పుకొనుటచే అతనినుండి రు ౧౦౦లు జమానతు తీసికొని ముఖ్యముగా నియమించినారు. ఇంతవరకు గామందు సాక్ష్యముల వాఙ్మూలములు గైకొనబడినవి. మిగతవారు మాకేమియు తెలియదని నిరాకరించినారు. ఈవిజ్ఞప్తి మస్లను అధికారులగురించియుండెననియు, సాక్ష్యుల వాఙ్మూలములు కూడా వారివిషయముల తెల్పునవిగ నెనమకూర్చుచున్నారనియు తెలియుచున్నది. ఇంతవరకు తీసికొనబడిన వాఙ్మూలములలో ఒకరినిగురించి మాత్రమేకలదని తెలియుచున్నది

పన్నయ వాచనాలయము

(విలేఖరి)

ఎల్లమపల్లె ౧౭—౩—౪౭

ఈ ఇది మొగిలిగిద్దెకు ఒక మైలుదూరమునవున్నది. గ్రామము చిన్నదైనను విద్యార్థిమాపుల మరియు విద్య నభ్యసించినవారు జనసంఖ్యకు తగినట్లుగానున్నారు. ఇచ్చట పన్నయ వాచనాలయమను నొక గ్రంథాలయముగలదు. అందు పురాణ, ఇతిహాస గ్రంథములేకాక, ఆంధ్రప్రచారిణీ విజ్ఞానప్రచారిణీ మున్నగు గ్రంథాలయముల పుస్తకములు ఇందుమించుగా అన్నియుగలవు. ఈమధ్య శ్రద్ధలేనందున గ్రంథాలయము పరిస్థితులు బాగుగాజరుగుటలేదు. అందుచే కొందరు చేజిక్కిన గ్రంథములను గ్రంథాలయమునకొసంగరేదు. ఇప్పుడుతోగా మిగిలిన గ్రంథములసంఖ్య సుమారు మూడువందలు మాత్రమే కలదు

చందాలు వసూలుచేయుటలేదు. అందుచే గ్రంథాలయము పేర పత్రికలు తెప్పించుటము లేదు. కాని మొగిలిగిద్దె మాధ్యమిక పాఠశాలయందలి ఉపాధ్యాయులగు శ్రీయుత యల్ రామారావుగారు, గోలకొండపత్రిక, మరియు భక్తిప్రబోధిని అను మాసపత్రికను గ్రంథాలయమున కొసంగుచున్నారు. ఇంతేకాక శ్రీయుత మామిడి వెంకటరెడ్డిగారు రయ్యత్ పత్రికను ఒసంగుచున్నారు. చందాలు ఏర్పాటుచేసి వసూలుచేసినగాని మరికొన్ని పత్రికలు, పుస్తకములు తెప్పించుటకు వీలుకలుగదు



గోలకొండపత్రిక

ధాతునామ సం॥ మార్గశిర శు॥ ౧౫

సోమవారము

హైదరాబాదు జీవరక్షా జ్ఞాన ప్రచారక మండలి

హైదరాబాదు జీవరక్షాజ్ఞానప్రచారక మండలివారికి ఇంతకు పూర్వము రాజాబహద్దరు వెంకటరామారెడ్డి, ఓ. బి. ఇ. గారు నగరరక్షకశాఖాధికారిగా నుండినప్పుడు ప్రసాదించిన సౌకర్యమునకు ఆమండలివారు అర్హులనిపించుకొనినారు. ఇపుడు జిల్లారక్షకశాఖాధికారి యగు యస్. టి. హాలిన్సుగారికి ఈమండలి "మానవక్షేమమునకై చాలమంచి పనిచేయుచున్న"దనియు, దీనికి "రాజకీయవిషయములతోగాని కులవిభేద తత్వములతోగాని సంబంధములే"దనియు విశ్వాసముగలిగినది. కనుక దొరగారు ఈ మండలి యొక్క "కార్యదర్శియు, మేనేజరున్ను, లేక ఈమండలి కార్యము చేయు తదితరులును శాసనములకు వ్యతిరేకముగ దేనినిగాని చేయునంతవరకు వారలుచేయు పనిని పోలీసువారలేకాని మరి ఏప్రభుత్వాధికారులేగాని అటంకపరచక, తోడ్పడవలెను" అని ఒకహుకుము (అప్రతిహతాజ్ఞ) చేసినారు. నగరరక్షకశాఖాధికారిగ నుండినపుడు రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారును ఇదేవిధముగ హైదరాబాదునగరముయొక్క హద్దుల లోపల ఎక్కడగాని పోలీసులనుండి ఎట్టి అటంకములేక ఈమండలివారు తమజీవరక్షాజ్ఞానప్రచారము చేసికొనుటకు సౌకర్యమును ప్రసాదించియుండిరి. మండలివారు ఆసౌకర్యమును దుర్వినియోగము చేయకుండ శాసనబద్ధులై వర్తించి, జిల్లాలయందును నిరాటంకముగ ప్రచారమునకు సౌకర్యము సంపాదించగలిగిరి. ఇందుకు మండలివారిని అభినందించుచు, జనులను పదిమందిని ఒకచోట సులభముగా సమావేశపరచుటకు అటంకము గల్పించు స్థితియొకటిగల మన రాష్ట్రపరిస్థితులలో, ధైర్యముతో నైజెప్పినట్టి ప్రచారకార్యమును ప్రసాదించిన జిల్లారక్షకశాఖాధికారిగారి ఔదార్యమును ప్రశంసించుచున్నాము. సాధారణముగా ఏదో ఒక మూలగాని తానువేసిన విత్తనము మొలకలై పెరుగుచుండ చూచి సంతోషపడగోరును. అట్లే రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారును తాము వేసినబీజము అభివృద్ధిపొందు[illegible]తో సంతోషించ[illegible]

ఇంతో కవిషయము. జిల్లారక్షకశాఖాధికారిగారి ఈ అజ్ఞాపత్రికయందు ముందుగా బహిరంగసభల సక్తి ననుసరించి నిర్ణీతాధికారుల అనుమతి పొందకయే ఈమండలివారు ప్రచారసభలనుసమావేశపరచుకొనవచ్చునని అర్థముచేయ వచ్చునా? అట్లుఅర్థముచేయవీలులేనిచో మండలివారి ప్రచారమునకు ఈ రాష్ట్రము యొక్క ప్రత్యేకపరిస్థితులనుబట్టి గల అటంకమునందు అధిక భాగము తొలగిపోక నిలిచియున్నదే యగును. ఏలనన, మండలివారి ప్రచారమునగా, ఎక్కువ భాగము జనులను కొందరిని సమావేశపరచి ఉపన్యాసము లిచ్చుటయేగదా? అట్టిప్రతిసభకును ముందుగా నిర్ణీతాధికారుల అనుమతిని పొంది తీరవలసియున్నచో, మండలివారి ప్రచారములో సభల సమావేశములకును ఉపన్యాసములకునుగల అటంకము తొలగనట్లే. ఇకఏమైనను, పాటలు, భజనలు, ఇంకనువీలైన యుక్తిసాధ్యవిధవ్యసనములతో సంతృప్తి పడవలసియుండును. కాని మేము అట్లు అనుకొనము జిల్లారక్షక శాఖాధికారిగారి పత్రమునకు ఉదారమైన అర్థమునే గ్రహించెదము. అట్లైన, బహిరంగసభల సక్తి వలన అటంకము లేకుండ శాశ్వతముగ ఉపయోగించు ఒక సౌకర్యపత్రమును ఇచ్చుటకు వీలున్నదని అర్థము. అట్టి పత్రమును రక్షకశాఖాధికారులిచ్చినను, లేక ప్రభుత్వమువారిచ్చినను, ఎట్లైననుసంతోషమే. అట్టిదానినిచ్చుటకు వీలు ఒకటి ఉన్నదనిమాత్రము తెలిసిన సంతోషించెదము. ఏలనన, రాజకీయములతో గానికులవిభేదతత్వములతోగాని (Communal matters) సంబంధములేకుండ, మానవక్షేమమున్న మనరాష్ట్రమందుచేయవలసినప్రచార మెంతేనిగలదు. సాంఘికముగ అతిబాల్య వివాహములచే ఎందరో కష్టనష్టముల పాలగుచున్నారు, అట్టి వివాహములను నిషేధించు శాసనమును చేయించుటకై మన యువరాణిగారు అధ్యక్షురాలుగాగల హైదరాబాదు మహిళాసంఘమువారును ప్రయత్నించుచున్నారు. శాసనము వచ్చుటకుముందే ప్రజాభిప్రాయము దానికి సుముఖముగానుండిన శాసనము దిగ్విజయముగా అమలుజరుగును. అట్టి ప్రజాభిప్రాయమును ఏర్పడజేయుటకు ప్రచారమవసరము ఇట్టిప్రచారము రాజకీయముగాని, కులద్వేషములను పురికొల్పునదిగాని కాజాలదు. అట్లే, మాదకాచారములవల్ల పేదజనులు మానవుడైన వాని అవసరములు కూడ పొందలేక బాధపడుచున్నారు. అట్టివారల కష్టములదీర్చుటకై చేయవలసినప్రచార మెంతేనిగలదు. ఇట్టి ప్రచారము నిరాక్షేపణీయమైనదని ఇండియా ప్రభుత్వమువారుగూడ అంగీకరించియున్నారు. మనరాష్ట్రమునను సామాజిక స్వాస్థ్యమును (Public Health) గృహాదిశుద్ధిని అభివృద్ధిచేయుటకై చేయవలసిన ప్రచారమును ఎంతో యోగ్యము. ఇదియు నిరాక్షేపణీయమగునని [illegible] నశాస్త్రసంబంధ జ్ఞానప్రచారము [illegible] రాష్ట్రీయుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడవచ్చును. ఈప్రచారమును రాజకీయముగాని, కులమతద్వేషముల పురికొల్పునది కానికాదు. ఇట్టి నిరాక్షేపణీయవిషయములనుగూర్చి ప్రచారముచేయుటకు ఎవరుగాని శాసనబద్ధులై పూనుకొన్నచో, అట్టివారలకు బహిరంగసభల సక్తి [illegible] ము లేకుండ ప్రభుత్వాధికారులు [illegible] సౌకర్యము కల్పించుటకు [illegible] రని మేం నమ్ముచున్నాము.

౧౩౪౬ ఫ. ఆబిపన్నులో రెండుఅణాలు మాఫీ

ప్రభుత్వ ప్రచారశాఖవారిట్లు తెలుపుచున్నారు:— "ప్రస్తుతమునగల ధరలనుబట్టియు [illegible] పరిస్థితులనుబట్టి ౧౩౪౬ఫ. ఆబిపాశి పన్నుపై రూపాయి ౧కి రెండుఅణాలు మాఫీ చేయుటకుగాను సిఫారసు చేయుచు ప్రభువుగారికి విజ్ఞాపనము పంపబడియుండెను, దానిపై ప్రభువుగారు వీక్షించుచు ఈపద్ధతి ఖాల్సాయందును ఖాల్సేతర గ్రామములలోకూడా ప్రవేశపెట్టబడ [illegible] యుండునని అజ్ఞాపించిరి."

రజతోత్సవతేదులు

రజతోత్సవ కార్యనిర్వాహక సంఘమువారు [illegible] ౧౩౪౬ఫ. [illegible] సమావేశములో రజతోత్సవము [illegible] ౧౩ తేది (౧౪ ఆబాను ౧౩౪౬ఫ.) మొదలు [illegible] తేది ([illegible] ౧౩౪౬ఫ.) వరకు జరుపబడుటకు తీర్మానించబడినదనియు కార్యక్రమము ఇకముందు ప్రకటించబడునని యు, ప్రభుత్వప్రకటనశాఖవారు తెలుపుచున్నారు.

ఉద్యోగ విషయములు

ప్రధాన న్యాయాధికారుల మార్పు

(౧) [illegible] హైదరాబాదునుండి [illegible] సుల్తానాబాదునకు

అత్తగారి విషప్రయోగము

హైదరాబాదు, బహమన్ ౨౦ — ఈకోహీర్ ఉస్మానియా వైద్యశాలకు రెండు పురుషశవములు చేర్చబడినవి. వీరిద్దరికి వీరి అత్త విషమిచ్చియుండెననియు. ఒకడు వెంటనే మరణించెననియు యింకొకడు వైద్యశాలకు చేర్చబడిన వెంటనే మరణించెననియు తెలియుచున్నది.

సైకిలువీరుడు

హైదరాబాదు, బహమన్ ౨౧— [గురువారము] ఉదయము [illegible] అను పీలుఖానా [హైదరాబాదు]లో [illegible] మహమ్మదు [illegible] [illegible] గంట [illegible] ప్రయాణం చేయుటకు [illegible] యున్నారు.

[illegible]

విద్యాశాఖ మొహతెమీంగార్ల మార్పులు

ఉస్మానాబాదు [illegible] (ప్రధానోపాధ్యాయులు) [illegible] మొహతెమీం [illegible] ఉస్మానాబాదు మొహతెమీం [illegible] ప్రధానోపాధ్యాయు [illegible] ఉస్మానాబాదు ప్రధానోపాధ్యాయు పదవిపై.

స్పెయిన్ వార్తలు

డిసెంబరు ౨౩వ తేదిన స్పెయిన్ ప్రభుత్వమువారికి విద్రోహులకును మాడ్రిడ్ కు సమీపమునయున్న బోడిల్లా అను గ్రామము వద్ద జరిగిన యుద్ధములో ప్రభుత్వసైన్యము [illegible] మరల [illegible] తీసికొనియున్నది. [illegible] అంతర్జాతీయ బ్రిగేడు [illegible] స్వాధీనము చేసికొంటిమనియు వార్తలు వచ్చినవి.

స్పెయిన్ యుద్ధ [illegible] ఇప్పటికి [illegible] ౨౦౦౦ మంది క్రైస్తవులు పూర్వము యుండిరి. స్పెయినుయుద్ధ [illegible]

ఇతరదేశములనుండి స్పెయిన్ లోనికివచ్చు [illegible] పరీక్ష చేయుటకై ఒక కొటరసంఘము ఏర్పడి [illegible] స్పెయిన్ ప్రభుత్వమువారికి [illegible]

వాలంటీయర్ల సమస్య

స్పెయిన్ యుద్ధరంగమున విదేశీయ వాలంటీయర్లు చాలమంది పాల్గొనుచున్నారు. ఇది [illegible] (ఫ్రాన్సు), బ్రిటీషు దేశములు జర్మనీ, ఇటలీ, రష్యా, పోర్చుగీసు దేశములను [illegible] ప్రభుత్వమువారు [illegible] [illegible] నగరములలోయున్న [illegible] ఉత్తరవులు [illegible] తెలియుచున్నది

[illegible]

సంతకపుయొంపు

తీర్మానము

వాదిన్మయుల ప్రార్థనలు

ఆర్థిక విచారము

తీర్మానము

ఆయుర్వేదము

ఉపాధ్యాయులు

తీర్మానము

మెదడుకొని గొప్పగొప్ప ... చికిత్సలను ... ఆయుర్వేద చికిత్సలు ...

[సశేషము]

ఆంధ్ర గోష్ఠి

ఆంధ్రరాష్ట్రీయకాంగ్రెసుసంఘ ఎన్నికలు సెప్టెంబరులో దిగువబడి కేవలి జరిగియున్నవి. తుమ్మల కొన్ని సంవత్సరములనుండియు శ్రీయుత కొండ వెంకటప్పయ్యగారు నియమింపబడు "కేవలి అధ్యక్షత" అనుబడు యేర్పడెను. శ్రీయుత సాంబమూర్తిగారు పదిసంవత్సరములు అందోళనచేసి చివరకు స్వరాష్ట్రములో, భారత కాంగ్రెసులోనుకూడ గెలిచిరి కాని నిరుడు ఆంధ్రరాష్ట్రీయసంఘములో కేవలి ప్రతిపక్షము తీర్మానించిరి. కారణమేమనిన ప్రతి కొంతకాలమునుండి సాంబమూర్తి ప్రతికారమేర్పడినది. కేవలి అభిప్రాయముల రాయలసీమలోనుండి ప్రాతినిధ్యము తగ్గిపోవచ్చెను. ఈసంవత్సర ఎన్నికఫలితము గా మండలముక్రింద కార్యనిర్వాహక సంఘము సభ్యులైనవచ్చెను. చిన్నదైన అంధ్రజిల్లాకు ఒకరున్నను అధ్యక్షులు: టి ప్రకాశం పంతులు, ప్రధానకార్యదర్శి బి సాంబమూర్తి, సహాయకార్యదర్శులు కళా వెంకటరావు స్వామి [గుంటూరు] కొమ్మారెడ్డి సత్యనారాయణ (పశ్చిమ గోదావరి). సభ్యులు తెన్నేటి విశ్వనాథం (వైజాగు), మల్లిపూడి పళ్ళంరాజు (కాకినాడ), మాగంటి బాపినీడు (ఏలూరు), కే. కోటిరెడ్డి, డాక్టరు పట్టాభి (కృష్ణ). ఖాసా గోపాలరెడ్డి (నెల్లూరు), ఎల్. సుందరరాజఅయ్యంగారు (చిత్తూరు) వి. శ్రీనివాస ఆచార్యులు (కడప), కల్లూరు సుబ్బారావు (అనంతపురము), స్వామి నారాయణానంద (కర్నూలు), జి. తిమ్మయ్యసెట్టి (అదోని)

* * * * *

ఈసంవత్సరము హైదరాబాదుజిల్లా కాంగ్రెసుకమిటీ ఏర్పడియున్నట్టులేదు. కిందటి సారి వారు గారున్న తరవాత యీసంస్థయుండెడిది. కాని ఒకవ్యక్తితోనే సంస్థ అద్యక్షమునకు చెల్లదు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘములో తెలంగాణా ప్రాతినిధ్యము లేకపోవుట సరికాదు. ౩౦౦ మంది సోషలా చంద్రానా నుండి దేని రాష్ట్రీయసంఘ సభ్యత్వము లభించును. ఒకసారి హైదరాబాదుజిల్లాను ఆంధ్రరాష్ట్రీయకాంగ్రెసుకు కలిపివత్తురా? సర్వదా ప్రాతినిధ్య అమలులోనుండుట శ్రేయస్కరమైనది. నాయకులు అవ్యధా క్రియా ప్రకమమునకు మన్నికైనవో యోచనచేసినచో దీక్షవహించి హైదరాబాదు, సికిందరాబాదు పట్టణములలోనైనను ౫౦౦ మంది కాంగ్రెసు సభ్యులను చేర్పించి రాష్ట్రీయసంఘ సభ్యత్వముల సంపాదించుట శ్రేయస్కరము.

* * * * *

శ్రీ వల్లూరుపల్లి వెంకటలక్ష్మీ నరసింహారావు (గుంటూరు) గారు మొన్న రాష్ట్రీయసంఘ సభలో చేసిన యోగ్యమైన ప్రశ్న వడిగించిరి. అఖిల భారత కాంగ్రెసుసంఘమునకు తూర్పుగోదావరిజిల్లా నుండి అభ్యర్థులెందరనియు వరకున్న అందరు పదవులను చేయవచ్చునాయనిరి. దానిపై సభ్యులందరును నవ్వుకొనిరి. ఎన్నికలో తూర్పుగోదావరివారికి ఆరుపదవులు: గుంటూరికి ఆరును, ప. గోదావరికి నాలుగు, నెల్లూరికి మూడు, కృష్ణకి మూడు, వైజాగు, మద్రాసు, కడప, అనంతపురం, చిత్తూరుజిల్లాలకు ఒక్కొక్కటి లభించెను. కర్నూలుకి సున్న. ఆదినమున మాట్లాడగా తూర్పుగోదావరిజిల్లావారు ప్రతిదొక్కటిగా అభ్యర్థులు ప్రతిద్వంద్వములో విజయము సంపాదించియుండుట గొప్పమంత్రము.

* * * *

[illegible] చర్చపైనర సమితిచేయు [illegible] De-la [illegible]

[illegible]

ప్రత్యేకకరణముగా శ్రీనగరముల విశ్వవిద్యాలయమును స్థాపించి, ఆంధ్ర విశ్వవిద్యాలయమును ధర్మాంధ్రులకు తిరిగి వచ్చియేర్పాటు. ఇండియా గవర్నమెంటువారు హైకోర్టును ఆరునెలలు కటకములోను, ఆరునెలలు విశాఖనగరములోను ఉండునట్లు తీర్మానించిన (ఇదివరకు పాట్నా కటకములలోనున్నట్లు) చాల బాగుండును. ఎట్లనగా, విశాఖపట్టణరాజధానియగుటచేత బరంపురమునందు పాతికవేల ఆంధ్రులకును మిక్కిలి సౌఖ్యదాయకముగానుండును. అప్పుడు బరంపురం ఒరిస్సాలోనికి పోయినదని వెంగళ్యముండబోదు.

* * * *

ఆంధ్రరాష్ట్రము పదకొండు జిల్లాలలోను తెలుగువారికే రాబోవు శాసనసభా ఎన్నికల ఫిబ్రవరి ౧౫—౨౨ తేదీలలో గెలిచెదరు. బళ్లారిజిల్లాలో తూర్పు నియోజకవర్గము (అదోని అలూరు రాయదుర్గం బళ్లారి సిరిగుప్ప తాలూకాలు) నకు తన్నుండలాంధ్ర నాయకులగు హాచ్. సీతారామరెడ్డిగారిని కాంగ్రెసు తరఫున పెట్టినట్లు తెలియుచున్నది. స్త్రీలతరఫున డాక్టరు లక్ష్మీదేవిగారిని నియమించిరట. వారి జమనితోకలిసి మూడుస్థానములకు ఆంధ్రులే పోటీ చేయుచున్నారు. బళ్లారి సిరిగుప్ప తాలూకాలలో కన్నడుల సంఖ్య హెచ్చుయనను కర్నాటకులు మూలుగుచూ ఆటపోసను చేయుచున్నను తూర్పు బళ్లారిమండలమునకు ముగ్గురు తెలుగువారు రానున్నారు.

దక్షిణాది తమిళమండలములలో కూడ ఆంధ్రులు ప్రముఖులుగా నున్నారు. రాబోవు శాసనసభ ఎన్నికలలో తమిళనాటిలో పదిమంది ఆంధ్రప్రముఖులు కాంగ్రెసు తరఫున అభ్యర్థులు. దక్షిణార్కాటుజిల్లా నెండివనం జింజి తాలూకాలకు ఆర్. వెంకటసుబ్బారెడ్డి కమలూరుకు బి విజయకు శీతారామరెడ్డిగార్లు మధురజిల్లా తిరుమంగళముకు రామచంద్రారెడ్డిగారు: సేలంనగరమునకు వి. ఆర్. పెరుమాళ్ శెట్టిగారు. ఉత్తరార్కాటుజిల్లా చెయ్యారుకుజిలకు డి. రామలింగారెడ్డిగారు మద్రాసునగర స్త్రీల నియోజకవర్గమునకు అచంట రుక్మిణమ్మగారు, ఉన్నత శాసనసభకు మదరాసునగరమునకు కె వెంకటస్వామినాయుడు, ఉత్తరార్కాడు జిల్లాకు సి. పెరుమాళుస్వామి రెడ్డిగార్లు, రామనాథు జిల్లా శ్రీవిల్లిపుత్తూరు డివిజనుకు పి. కుమారస్వామిరాజాగారు కాంగ్రెసుతరఫున అభ్యర్థులుగా తమిళనాడు సంఘమువారు నిలబెట్టిరి. ఇంకా మద్రాసునగరవిషయమై ఏమీ తేలలేదు. ప్రకాశం పంతులుగారు రంగయ్యనాయుడుగారుండురని యూహింపబడుచున్నది. సుమారు పదిమంది తెలుగువారు తమిళనాడులో మన్నతరి పదిమంది శాసనసభ్యులు ఆంధ్రులుండవచ్చుట న్యాయమే కదా. ఉన్నతవాటిలో కూడ కొందరు ఆంధ్రులుందురు.

* * *

బళ్లారిలో ఆంధ్రకర్నాటక విభేదములు చెలరేగుచు వేయున్నవి. మొన్న నిరసనకు బళ్లారి తాలూకా కాంగ్రెసు సంఘములో పూర్వకార్యదర్శియైన కె. వరసింహశాస్త్రి (అడ్వొకేటు—ఆంధ్రుడు) గారు తెలుగునమాట్లాడుచుండగా తత్సభాపతి ఆక్షేపించెనట. బళ్లారినగరములో నూటికి ౬౦ తెలుగు, ౩౦ కన్నడము మాట్లాడుచున్నను ఆంధ్రుల ఉపేక్షవలన నేటిబళ్లారిలో కన్నాటకుల ప్రాబల్యము హెచ్చుచున్నది. తెలుగున్న ద్విభాషానగరములో మండలమునందరికి భాషలు మాట్లాడతీరవలెను. కన్నడులుమరి పట్టుదలమాత్రము బళ్లారి నగరమునకొరకేగాక కోలారుకమెరకొరకుగూడ అందోళనచేసి, కోలారుజిల్లా కాంగ్రెసుసంఘము స్థాపింపబడవలెనని వచ్చెను.

* * *

మదరాసు రాష్ట్రీయ ప్రధానమంత్రియు, జస్టిసు పార్టీ నాయకులగు బొబ్బిలి రాజాగారికిని [illegible] పిఠాపురం మహారాజా [illegible] రాష్ట్రీయ ప్రముఖ్యము [illegible] ప్రధా [illegible] సాగించు చున్నారు [illegible] కాంగ్రె [illegible] కలేదు.

బొబ్బిలి—పిఠాపురములకర్ణ్యా యింకేవ్వరకు ఎట్టి రాజీకుదరలేదు. గాంధీ మీద పరకు బొబ్బిలి ప్రధానమంత్రి గనుక తనకు కార్యమైనంతవరకు యితరపార్టీలబలమును తగ్గించుటకై యత్నించుచుండును. ఉదాహరణకు తూర్పుగోదావరిజిల్లాలో రమారమి యిరువదిమంది కాంగ్రెసువ్యతిరేకులు పీపిల్సుపార్టీతరఫున జిల్లాబోర్డుసభ్యులనిరి కాని ఒకపక్షములో బొబ్బిలి తూర్పు గోదావరిజిల్లాను రెండుబోర్డులుగా విభజించగా ఆ పీపిల్సుపార్టీ సభ్యులు జస్టిసు పార్టీలో చేరిరి. ఈవిధముగ పిఠాపురంవారికి తమస్వంతజిల్లాలోనే బలముబడి తెలుచుండ చేయుచున్నారు. కాని యింతటితో బొబ్బిలి—పిఠాపురంపోటీ ఆగదు. ఏదోయొక సమయములో ఉభయులమధ్య రాజీకల్పును. ఈఉభయపక్షములతోను పోరి కాంగ్రెసుపక్షీయులు జయమును సంపాదింపవలసి యున్నది.

—

కావలెను

హైదరాబాదు శ్రీ జీవరక్షాజ్ఞానప్రచారకమండలికి తెలంగాణా ప్రదేశములో సంచారముచేస్తూ జీవదయాప్రచారక కార్యమునివర్తించు ఒక సమర్థుడగు ఉరుదూ తెలుగు భాషల నెరిగిన సంచార ప్రచారకుడు కావలెను. జీతము యోగ్యతనుబట్టి యివ్వబడును. వెంటనే దరఖాస్తుపంపుకొనుడు. లేదా స్వయముగావచ్చి మేనేజరుగారితో మాట్లాడుడు.

మేనేజరు

బి. జి. స్టేషన్‌రోడ్డు } జీవరక్షాజ్ఞాన
హైదరాబాదు } ప్రచారక
మండలి

మొదటిచెన్న రాష్ట్రీయ ఫిలిం మహాసభ

—

మోంటిమహాల్ అగ్నిప్రమాద భయ ఫలితము

—

మద్రాసు డిసె ౨౭—

ప్రథమ చెన్నరాష్ట్రీయ ఫిలిము మహాసభ ఆదివారము నాడు నిన్న శ్రీ రామశేషయ్యగారి అధ్యక్షతను గోఖలేహాలులో మహావైభవముగా జరిగెను. సినిమా టాకీ గృహములకు సంబంధించిన ప్రమాదములను అరికట్టుటకు తగిన చర్యలు తీసుకొనవలెనని మహాసభవారు అభిప్రాయపడి తీర్మానించిరి.

వాగ్గేయకులకు సంబంధించిన విశేషములు

ఎ ఆర్ ఆచారిగారు ... నాద ... చేసినారు. భారతీయ ... ఫిలిములకు ప్రత్యేక ... నిర్మాణము ... ప్రభుత్వము వారు విరోధించుట మాని ప్రభావము ఆపిరిమితముగా ఉపయోగించుచు వర్తమాన ... సంబంధించిన ఫిలిములవిశేషము ప్రోత్సహించవలెనని ప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు.

ఆచారిగారి తీర్మానము ను పొంది మహాభారతదేశీయవార్తలకు సంబంధించినట్టియు ... బోధకరములగు ప్రదర్శనీయ ఫిలిములను ప్రభుత్వమువారు దర్శకులు విరోధించుచున్నారనియు ప్రభుత్వమువారు టవలనే ... ప్రభుత్వము పారశట్టే సామ్యవాద వాదులకు మద్రాసు గారి యము ... ఫిలిములను నిషేధించరనియు తెలిపిరి.

తీర్మానము ఏకగ్రీవముగ నామోదించబడెను.

జాతీయప్రబోధకరములగు ఫిలిములు

టి ఎస్ రామయ్యగారు క్రింది తీర్మానము ప్రతిపాదించిరి. నవీనభారతదేశజాతీయజీవితమునకు సంబంధించినట్టియు ... బోధకములును జాతీయభావపూరితములును అగు ఫిలిములను విశేషముగ తయారుచేయుటకు ఈ సభవారు కల్పించ దలచుచున్నారు. ఈ తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించబడెను.

విద్యావిషయికములగు ఫిలిములు

శ్రీ ... రమణ ... సీ... తీర్మానము ప్రతిపాదించిరి. భారతదేశములో ... పాఠశాలలకుకూడ ... విద్యావిషయికములగు ఫిలిములు ... అంతర్జాతీయ ... సంఘమునకు ఈ దేశము దు ఫిలిము తయారుచేయువారికి ... తెల్పుటకై ఈ సభవారు తీర్మానించుచున్నారు.

విద్యావిషయికములగు ఫిలిములను తయారుచేయవలెనని ప్రోత్సహించుట ... సభవారు కోరుచున్నారు. అని అర్ నారాయణగారు ప్రతిపాదించిన తీర్మానమున కొకసవరణను పొంది సభవారామోదించిరి.

నిందద్యమగు చిత్రరూపములు

భారతదేశీయ ఫిలిము ... నిందద్యములగు చిత్రములు క్రమముగా హెచ్చిపోవుచున్నవి. ... ప్రభుత్వము గురించి ఈ సభవారు తీవ్రమగుభయమును ప్రకటించుచు ఆ చిత్రరూపములను నిరసించుచున్నారు. అను తీర్మానము ఎస్ ... దత్తిగారు ప్రతిపాదించగా సభవారామోదించిరి.

భారతీయుల కవమానకరములగు ఫిలిములు

ఎస్ సత్యమూర్తిగారు క్రింది తీర్మానము ... విదేశము ... తయారుచేయబడు ఫిలిములందు భారతీయుల అవమానకరముగా చూపుచున్న ప్రదర్శనములను ... వారు ... దేశము అట్టి ఫిలిములను ... ప్రభుత్వమువారినిగూడ ఈ సభవారు కోరుచున్నారు.

సత్యమూర్తిగారి ప్రతిపాదనమునకు ప్రత్యేకించిన ప్రశంసించుచు అట్టి ఫిలిములలో కొన్ని ఈ దేశమునే తయారుచేయబడుచున్నవనియు వానిని తయారుచేసినవారికి ప్రజలుగాని ప్రభుత్వముగాని ఏవిధమగు హాయము చేయరాదనియు ... తీర్మానమామోదించబడెను.

స్త్రీలు స్త్రీపాత్రలను పురుషులు పురుషపాత్రలను ధరించవలెను

అర్ నారాయణగారు క్రింది తీర్మానము ప్రతిపాదించిరి. స్త్రీ పాత్రలను పురుషులు స్త్రీవేషమును ధరించుచున్నందున ఫిలిము ప్రదర్శనము అవాంఛనీయముగా నున్నదనియు ఇట్టి పద్ధతిని ఈ సభవారు ఫిలిము పరిశ్రమను గోరుచున్నారు.

అంగీకారమగు నీ పద్ధతిని కల్పించుచు స్త్రీపాత్రలు బాగుగ నభినయించగల పురుషులను పురుషపాత్రలు బాగుగ నభినయించగల స్త్రీలును ... చిన్నపుడుమాత్రమే వారి వేషము ధరించవచ్చునని తీర్మానము సవరణ ప్రతిపాదించెను.

తీర్మానమునుగురించియు సవరణనుగురించియు దీర్ఘమగుచర్చ జరిగి శ్రీమతి వీణా శ్రీ రామారావుగారు సవరణకెదురుచెప్పుచు స్త్రీలు స్త్రీపాత్రములను పురుషులు పురుషపాత్రలను ధరించునప్పుడే సహజముగా నుండునని అభిప్రాయపడిరి.

ప్రదర్శనశాలలయందు ప్రజారోగ్యమును సంరక్షించుటకు అగ్నిప్రమాదములు జరుగకుండ తగుచర్యలు తీసుకొనవలెననియు ఫిలిములలో కొంతగ సంగీతము తగ్గించవలెననియు ఫిలిము ప్రదర్శన యోగ్యతాయోగ్యతలను నిర్ణయించు పరీక్షకులు ... నియమించబడు సంఘములకు ... ప్రాతినిధ్యము నొసగవలెననియు ... అధికారము ... విశేషముగ ... ఫిలిము తయారుచేయు ... సౌకర్యము నొసగవలెనని ప్రభుత్వమువారిని కోరుచున్నట్లు తీర్మానములు గావించబడెను.

నిన్న సాయంత్రము ఆరుగంటలకు మహాసభ ముగిసెను. రాబోవు సంవత్సరము మహాసభ ... జరిగెను.

శుభ్రమైన నెయ్యి
మరియు
తాజా వెన్న

పలయువారు?

ది హైదరాబాద్
లైవ్ స్టాక్ & డెరీ కంపెనీ
కింగ్ కోటీరోడ్డు క్రాసింగు ఎదుట
అబిద్ రోడ్డు
హైదరాబాద్ – దక్కన్

గోలకొండ కథలసంచిక

చందాదారులకు వెల రు ౧-౦-౦
ఇతరులకు ౨-౦-౦

—

ఈన మాతృభాషా జ్ఞానము లేని భారతీయుని ఏమనవలెను? అతనిని భారతీయుడని చెప్పదగునా?

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H The Nizam's Dominions.

వర్తకులకు — నిజాంరాష్ట్రము ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తకవృద్ధికి సాధనము! గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 11 | Monday 28—12—1936 | No. 64

మహబూబ నిజాంగారు

కలకత్తా, డిసెంబరు ౨౨

మహబూబ నైజాంగారి చిత్రపటము [illegible] ప్రదర్శనమునకు [illegible] మ్యూజియమందు [illegible] ప్రారంభము [illegible] అందు దాదాపు వేయి చిత్రములు ప్రదర్శింపబడియుండెను [illegible] అందుండినవి చక్కని [illegible] వారికి బంగారుపతకము నిచ్చుటకు యీ చిత్రకళాశాలవారు యిప్పుడు యుద్దేశించిరి [illegible] పొందినది

దేశభక్త వెంకటప్పయ్యగారికి కళత్ర వియోగము

గుంటూరు, డిసెంబరు ౨౩

దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి ధర్మపత్ని [illegible] [illegible] తమువలన బాధపడుచు [illegible] ఆయనకును [illegible] రజనులును [illegible]

[illegible]

సపత్రాంతము మోహించుట

ఎడ్వర్డు రాజుగారి చర్యనుగూర్చి యార్కు బిషప్పుగారి అభిప్రాయము

లండన డిసెంబరు ౨౨

ఎడ్వర్డు [illegible] రాజ్యమును పరిత్యజించుటనుగురించి [illegible] యార్కు ఆర్చిబిషప్పుగారొక [illegible] ప్రకటించిరి [illegible] అభిప్రాయములను తెలిపిరి —

"[illegible] వివాహమాడ తనకు [illegible] ఎడ్వర్డు రాజుగారు ప్రధానమంత్రికి తెలిపినప్పుడే ఈసమస్య ప్రారంభమైనది [illegible] ప్రపంచచరిత్రయందు చూచియున్నాము మానవులకిదియొక పరీక్షాసమయము [illegible] స్నేహము [illegible] మగు [illegible] పూర్వమే, నైతిక [illegible] పూర్తిగ [illegible] ప్రధానమంత్రి [illegible] ప్రధానమా [illegible] నీతిమార్గము [illegible] ఇట్టిపరీక్ష [illegible] దారిబోవు [illegible] యున్నారు"

హైదరాబాదునకు ఈజిప్టు ప్రతినిధులయాత్ర

మహమ్మదీయ సంస్థలను, మహమ్మదీయ నాయకులనుమాత్రమే దర్శింతురట

కలకత్తా డిసెంబరు ౨౨

ఈజిప్టు ప్రతినిధులవర్గము భారతదేశమునందు సంచారము చేయుచున్నది వారు ఇండియాలో ముసల్మానుల విజ్ఞాననిలయములను హైదరాబాదు [దక్కను] లోని ఉస్మానియా యూనివర్సిటిని, మహమ్మదీయసంస్థలను మహమ్మదీయనాయకులను మాత్రము సందర్శించెదరు ముసల్మానుల స్థితిగతులనుగూర్చి విచారించెదరు ఈజిప్టులోని ముసల్మానులకును, భారతదేశమందలి ముసల్మానులకును మధ్యసోదరభావములను పెంపొందజేయ ప్రయత్నింతురు

హరిజనులు ఇస్లాంమతములో [illegible] ప్రచారము చేయుట [illegible] కాదని తెలియుచున్నది

అవర్గమునందు యీక్రిందివారలు గలరు షేక్ ఇబ్రహీం [illegible] గారు, షేక్ మహమద్ [illegible] అల్లజార్ గారు షేక్ అబ్దుల్ [illegible] అల్లజార్ గారు షేక్ మహమదు అలియదేవిగారు [illegible]

విరాళము

మౌల్వి [illegible] [మద్రి] గారికి [illegible] యిచ్చుటకు ప్రభువుగారు ఫర్మాను ద్వారా అనుమతించిరి

సర్ ఎస్ రాధాకృష్ణయ్యగారు

కలకత్తా డిసెంబరు ౨౨

మానసిక [illegible] వేదాంతమును బోధించు పంచమ జార్జిప్రభువుగారి ఆచార్యుడు కలకత్తా విశ్వవిద్యాలయములోని [illegible] మరలవచ్చిచేరుటకు డా సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారికి కలకత్తా విశ్వవిద్యాలయము అనుమతి నిచ్చినట్లు తెలియుచున్నది [illegible] సంవత్సరము ఆగస్టు నెలలో రాధాకృష్ణయ్యగారు తిమ తోలిపదవి మరలవచ్చి చేరుదురని తెలియుచున్నది

మహారాష్ట్ర మహాసభకు అధ్యక్షుడు

బరారునాగ్పూరుడగు ప్రొఫెసరు కొప్పర్డేగారు నిజాంరాష్ట్ర మహారాష్ట్ర మహాసభకు అధ్యక్షతకై అంగీకరించినటుల హైదరాబాదుస్థానిక దిన పత్రిక [illegible] ముషీరుదక్కను లో ప్రకటించిరి

? ? ?

నిజాంరాష్ట్రములో ప్రభుత్వ పద్ధతి యెట్టిది?

బాబెహుకూమతు నేమి?

మాల్గుజారీ మున్సబు కచ్చేరీల వ్యవహార మెట్టిది?

సర్ఫెఖాసనగా నేది?

రెసిడెన్సీ చరిత్ర విన్నారా?

జాగీరు, పాయగా సంస్థానముల సంగతి తెలియునా?

రాష్ట్రజనాభా, విద్యాస్థితి, శాసనసభ వేయేల సర్వవిషయము మీరెరుగుదురా?


ఎరుగకున్న

"నిజాంరాష్ట్ర పరిపాలనము" చదువుడు

౧౦౦ పుటలు — ధర ౬ అణాలు

కొంతకాలములో ప్రతులన్నియు ఖర్చైన మరల విచారించిన ఫలమేమి?

రెండుప్రతులకన్న ఎక్కువ తెప్పించువారికి వి పి గా పంపబడును ఒక్క ప్రతికోరువారు టపాటికెట్లు పంపవలెను దొరకుచోటు "మేనేజరు గోలకొండపత్రిక"



Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Editor K Balakrishna Reddy